భవ్య నగరంగా బందర్ని తీర్చిదిద్దుతా...!

మచిలీపట్నం సెప్టెంబర్ 28 (ఆంధ్రపత్రిక) : బందరు నగరాన్ని భవ్య నగరంగా తీర్చిదిద్దుతానని నియోజకవర్గాన్ని అభివృద్ధి వైపు పరుగులు తీయిస్తానని, రాష్ట్ర గనులు, మైనింగ్ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.బందరును అభివృద్ధికి కాణాచిగా మారుస్తానన్నారు. శనివారం రవీంద్ర మీడియాతో మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వమని ప్రజలే చెబుతున్నారన్నారు.ఐదేళ్ల తర్వాత ఉద్యోగులు ఒకటో తేదీన జీతాలు తీసుకుంటున్నారన్నారు. పెన్షన్ మొత్తాన్ని ఒకేసారి 4000 రూపాయలకు పెంచి వృద్ధుల కళ్లల్లో ఆనందం నింపాం అన్నారు. ఇది కూటమి ప్రభుత్వ విజయం అన్నారు.అన్న క్యాంటీన్లు తెరిచి పేదల కడుపుల్ని నింపుతున్నాం అన్నారు.వంద రోజుల పాలనలో ప్రజాభీష్టం మేరకే నడచుకున్నామన్నారు. భవిష్యత్తులోనూ ప్రజాభ్యున్నతే లక్ష్యంగా పాలిస్తామన్న మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.ప్రజలు అందించిన చారిత్రాత్మక విజయాన్ని ఆ ప్రజల అభ్యున్నతి కోసమే వినియోగిస్తూ వంద రోజులు పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. వంద రోజుల పాలన చూసి ప్రజలే ఇది మంచి ప్రభుత్వం అని కీర్తిస్తున్నారన్నారు . గత ఐదేళ్ల పాలనలో ప్రజలు బయటకొచ్చి మాట్లాడాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. ప్రశ్నిస్తే కేసులు, ఎదురిస్తే దాడులు అనే పరిస్థితితో ప్రజలు ఉక్కిరిబిక్కిరయ్యారన్నారు.కూటమి ప్రభుత్వం రాగానే రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, చేస్తున్న పనులు, అభివృద్ధి దిశగా వేస్తున్న అడుగులు చూసి సంతృప్తిగా ఉన్నారన్నారు .ఇప్పటికే పోలవరం, అమరావతి నిర్మాణాలకు కేంద్రం ఆర్థిక సాయం అందించేందుకు ముందుకొచ్చింది. ఉపాధి హామీ పనులతో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నాం. 15వ ఆర్థిక సంఘం నిధులతో మున్సిపాలిటీల్లో అభివృద్ధి చేస్తున్నాం. త్వరలోనే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడతామన్నారు.బందరు పోర్టు, మెడికల్ కాలేజీని త్వరలోనే పూర్తి చేస్తామని, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడమే గాక అంతర్గత రహదారులను కూడా బాగు చేస్తామని, పల్లపు ప్రాంతాలలో రోజుల తరబడి వర్షపు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. ప్రాధాన్యత క్రమంలో నిర్దేశించిన పనులన్నీ పూర్తి చేస్తామన్నారు. బందరు నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దడమే తమ ఏకైక లక్ష్యం అని తెలిపారు.భారత్ పెట్రోలియం రిఫైనరీతో ఉద్యోగాలకు కేంద్రంగా మచిలీపట్నాన్ని మారుస్తామన్నారు . అదే సమయంలో టూరిజం అభివృద్ధికి కూడా త్వరలోనే శ్రీకారం చుట్టి నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధికి చిరునామాగా మారుస్తానన్నారు . ఇప్పటి వరకు తమకు తోడుగా నిలిచిన రాష్ట్ర ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు.వారి అభివృద్ధి, రాష్ట్ర పురోభివృద్ధి కోసం నిత్యం శ్రమించడానికి కూటమి ప్రభుత్వంలోని ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉన్నారని మంత్రి కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు.

వెంకటాపురం గ్రామపంచాయతీలో, స్వర్ణాంధ్ర 2047 గ్రామసభ

– స్థానిక సర్పంచ్ గూడవల్లి శ్రీనివాసరావు

కలిదిండి సెప్టెంబర్ 28 (ఆంధ్రపత్రిక) : ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం, వెంకటాపురం గ్రామపంచాయతీలో స్వర్ణాంధ్ర2047 ప్రత్యేక గ్రామసభ శనివారం నిర్వహించా రు. ఈ సందర్భంగా మాజీ ఏఎంసీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వల్లభనేని శ్రీనివా స్ చౌదరి(నాని) మాట్లాడుతూ చెత్తను వృధాగా పడేయకుండా, వ్యవసాయానికి ఎరువుగా వాడితే మంచి దిగుబడి సాధించే అవకాశం ఉందన్నారు.మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ ను 2047 నాటికి స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చి దిద్దే దిశగా పది అంశాలను గ్రామ పంచాయతీవార్డు స్థాయి నుండి, రాష్ట్రస్థాయి వరకు అవగాహన కల్పించి, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ను స్వర్ణ ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దే విధంగా రాష్ట్రంలో ఉన్న ప్రతి పౌరుడు భాగ్య స్వామి కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి(నాని) అన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ గూడవల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్, ను 2047 నాటికి, స్వర్ణాంధ్రప్రదేశ్, గా తీర్చిదిద్దే, పలు అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యమంత్రి చేపట్టిన ఈ కార్యక్రమానికి మా వంతు మేము భాగ్యస్వాములై ఇతరులకు కూడా అవగాహన కల్పించి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెన్నంటే ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమ ంలో గ్రామ సర్పంచ్ గూడవల్లి శ్రీనివాసరావు, మాజీ ఏఎంసి మార్కెట్ యార్డ్ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి(నాని) మరియు పంచాయతీ మూడో వార్డు మెంబర్ సానబోయిన విష్ణుమూర్తి, గుడిపాటి మురళి భాస్కర్ కృష్ణ,దాసరి కళ్యాణి,పంచకర్ల పద్మావతి, వీరగాని సుబ్బారావు, మారగా ని శ్రీనివాసరావు, దేశి నాగబాబు, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వరద ముంపుకు గురైన ద్విచక్ర వాహనదారులకు ఉదారంగా చేయూతనందించండి

– విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్

విజయవాడ, సెప్టెంబర్ 28 (ఆంధ్రపత్రిక) : ఇటీవల సంభవించిన ప్రకృతి వైపరీత్యాల నేపథ్యంలో విజయ వాడ నగరంలోని వరద ముంపుకు గురైన ప్రాంతాలలో మరమ్మతులకు గురైన ద్విచక్ర వాహనదారుల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వారు నూతన వాహనాలు కొనుగోలు చేసేందుకు కార్పొరేట్ సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ అన్నారు. బందర్ రోడ్ లోని పీవీపీ మాల్ లో శ్రీ రామ్ ఫైనాన్స్ సంస్థ ద్విచక్ర వాహనాల ఎక్స్పోంజి, నూతన వాహనాల కొనుగోలు కోసం శనివారం ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదలలో లక్షలాది మంది వాహన దారులు పనికిరాని స్థితిలో ఉన్న తమ తమ ద్విచక్ర వాహనాలను సులభకరమైన రీతిలో మార్చుకునేందుకు సంస్థ నిబంధనలను సరళీకృతంగా మార్చడం ఈ సంస్థకు సమాజం పట్ల ఉన్న సామాజిక బాధ్యతను గుర్తు చేస్తోంద న్నారు. వరదల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వరద బాధితులకు కార్పొరేట్ సంస్థలు కూడా వివిధ రూపాల్లో వారి వారి అవకాశాలను బట్టి సహకరించాలని ఇచ్చిన పిలుపుకు ఈ సంస్థ స్పందించిన తీరు మరికొన్ని సంస్థలు, వ్యాపారులకు స్ఫూర్తిదాయకంగా ఉంటుందన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి ఎస్ ఆర్) ద్వారా అందిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు ఏ రూపంలో అందించినా... అంతిమంగా వరద బాధితులు వేగంగా సాధారణ జీవితం గడిపేందుకు దోహదపడుతుందన్నారు. సాధారణ కొనుగోలుదారులతోపాటు వాహనదారులకు రుణ అంశాలలో సడలింపు ఇవ్వాలని సంస్థ అధికారులకు సూచించారు. శ్రీరామ్ ఫైనాన్స్ సంస్థ ప్రతినిధులు ఎం. వెంకటేశ్వరరావు, ఎం.ఎస్ చౌదరి మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల కారణంగా ముంపుకు గురైన వాహనాల మార్పిడి విషయంలో సంస్థ సరళీకృతమైన నిబంధనలను పాటిస్తోందని తెలిపారు. ముంపుకు గురైన ప్రాంతాల వారికి ప్రత్యేకమైన ప్రణాళికతో వాహనాలను అందజేస్తామన్నారు. కార్యక్రమంలో వివిధ ద్విచక్ర వాహనాల అధీకృత విక్రయ దారులతో సహా ఫైనాన్స్ సంస్థ ఉన్నతాధికారులు కె.వి. ప్రసాద్, ఆర్. చక్రధర్, నాగేంద్ర, ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా చేనేత ఎగ్జిబిషన్లు ఏర్పాటు

రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖమంత్రి ఎస్.సవిత

విజయవాడ, సెప్టెంబర్ 28 (ఆంధ్రపత్రిక) : చేనేతల కు ఆర్థిక భరోసా కల్పించేలా రాష్ట్ర వ్యాప్తంగా ఎగ్జిబి షన్లు, హ్యాండ్లూమ్ బజార్లు ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖమంత్రి ఎస్.సవిత తెలిపారు. విజయవాడ నగరంలోని పీవీపీ స్క్వేర్ మాల్ లో ఏర్పాటుచేసిన హాండ్లూమ్ బజార్ ను శనివారం ఆమె జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, చేనేత కార్మికులకు, పరిశ్రమ అభివృద్ధి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నా రన్నారు. ప్రస్తుత మార్పులకనుగుణంగా, ట్రెండ్ కు తగ్గట్లుగా చేనేత దుస్తుల తయారీలో డిజైన్లను క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఏపీ ఆధ్వర్యంలో నూతన డిజైన్లు రూపొందిస్తున్నామన్నారు. ఈ డిజైన్లను చేనేత వస్త్రాల తయారీలో వినియోగించేలా నేతన్నలకు శిక్షణిస్తున్నామన్నారు. చేనేత వస్త్రాల తయారీలో నేచురల్ కలర్స్ వినియోగంపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కేవలం డిజైన్లు రూపొందించడమే కాకుండా నేతన్నలు తయారు చేసే వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కూడా చంద్రబాబు ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. అంతిమంగా చేనేతలకు మేలు చేయాలన్నదే సీఎం చంద్రబాబునాయుడు ప్రధాన లక్ష్యమన్నారు.

చీరను కొనుగోలు చేసిన మంత్రి

అంతకుముందు మంత్రి సవిత...హ్యాండ్లూమ్ బజార్లు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ప్రతి స్టాల్ వద్దకు వెళ్లి...ఎక్కడి నుంచి వచ్చారు...అమ్మకాలు సాగుతున్నాయా..? అని అడిగి తెలుసుకున్నారు. ఏపీతో పాటు బెంగుళూరు, చెన్నై, బికనీర్ సహా ఇతర రాష్ట్రాలకు చెందిన చేనేత కార్మికులు స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన క్రాఫ్ట్ స్టాల్ వద్ద ఆభరణాలను పరిశీలించారు. ఏ మెటీరియల్ తో తయారు చేశారో అక్కడి ఉన్న సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. చేనేత వస్త్రాల అమ్మకాలను ప్రోత్సహించడంలో భాగంగా ఓ స్టాల్ వద్ద చేనేత చీరను మంత్రి సవిత కొనుగోలు చేశారు. చేనేత, జౌళి శాఖకమిష నర్ రేఖారాణి కూడా చీరలు కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఏపీ ప్రతినిధులు రంజన, సుజాత తదితరులు పాల్గొన్నారు.

నవ్వి పోదురుగాక !

జగన్ 'మానవత్వం'పై బాలకోటయ్య సూటి ప్రశ్న

విజయవాడ, సెప్టెంబర్ 28 (ఆంధ్రపత్రిక) : దెయ్యాలు వేదాలు వల్లిం చినట్లు 'నా మతం మాన వత్వం' అంటూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన వ్యా ఖ్యలకు రాష్ట్రంలోని అన్ని సా మాజిక వర్గాల ప్రజలు విస్తు పోయారని, ఐదేళ్ళ ఆయన పాలనా కాలంలో గుర్తుకు రా ని మానవత్వం తిరుపతి డిక్ల రేషన్ పై సంతకం పెట్టాలని టిటిడి అనగానే గుర్తుకు రావ టం విడ్డూరంగా ఉందని అ మరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోటయ్య విమర్శిం చారు. శనివారం ఆయన మీడియాకు ప్రకటన విడుదల చేశారు. జగన్ పాలనలో వందల మంది ఎస్సీ, ఎస్టీ కులాల వారిపై హత్యలు, అత్యా చారాలు, శిరోముండనాలు, మూత్ర విసర్జనల సంఘటనలు జరిగాయని, మానవత్వం అంటే అర్థం ఇదేనేమో అని అనుమానం వ్యక్తం చేశారు. డాక్టర్ సుధాకర్ ను, డ్రైవర్ సుబ్రహ్మణ్యంను బలితీసుకున్న సంఘటనలను మరిచిపోయారా? అంటూ ప్రశ్నించారు. ఇప్పటికీ హత్యకేసు నిందితుడు ఎమ్మెల్సీ అనంత బాబును పక్కన నిలబెట్టుకోవటం సిగ్గుగా లేదా ? అని మండి పడ్డారు. బాబాయి హత్యకు, చెల్లెలు షర్మిల రెడ్డి, మరో చెల్లెలు సునీత రెడ్డి కి న్యాయం చేయక పోవటమే మానవత్వమా? అన్నారు. నాలుగు గోడల మధ్య బైబిల్ చదివితే, మానవత్వం రాదని, అందరి దేవుళ్ళ ప్రమాణాలను గౌరవిస్తే వస్తోందని చెప్పారు. స్వామి వారికి దోషం చేస్తే, పశ్చాత్తాపం చెందాలని, దళితులను అడ్డం పెట్టుకోకూడదని తెలిపారు. దళితులు గుళ్ళోకి వెళ్ళేందుకు ఎవ్వరి అనుమతీ అక్కర్లేదని, వారి వారి దేవుళ్ళను పూజించే హక్కు రాజ్యాంగం ఇచ్చిందని చెప్పారు. జగన్ వెంకన్న దర్శనానికి వెళ్ళలేదని, జగన్నాధుని కొండపైకి జగనాసురుడు దండయాత్ర లా వెళ్ళి ఓడారని బాలకోటయ్య అభివర్ణించారు.

ఐటిసి సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ ఆధ్వర్యంలో పిల్లల సమగ్ర వికాసానికి తోడ్పడే అంశాలపై చర్చ

విజయవాడ, సెప్టెంబర్ 28 (ఆంధ్రపత్రిక) : ఐటిసి సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ ఆధ్వర్యంలో "బిగ్ ఫాంటసీస్ గివ్ వింగ్స్ టు యువర్ ఇమాజినేషన్ (పెద్ద కలలు: మీ ఊహలకు రెక్కలు తొడగండి)" అనే కార్యక్రమాన్ని నిర్వహించింది. కార్యక్రమంలో ప్యానెల్ చర్చకు మందిరా బేడి, ప్రకాశ రావు (మాజీ ఇస్రో డైరెక్టర్), డాక్టర్ మేఘా మహాజన్ (డిఎం – నిమ్హాన్స్), రెవ. రోహన్ డి అల్మేడా (ప్రిన్సిపాల్, సెయింట్ జోసెఫ్ పాఠ శాల) హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఐటిసి లిమిటెడ్, బిస్కెట్స్ అండ్ కేక్స్ క్లస్టర్, ఫుడ్స్ డివిజన్ హెడ్ అలీ హారిస్ షేర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం తో, సాంకేతికతతో కళను మిళితం చేయడం ద్వారా పిల్లలలో సృజనాత్మకత ఊహాశక్తిని పెంపొందించటం బ్రాండ్ యొక్క లక్ష్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంతరిక్ష పరిశోధన, విద్యారంగం, మనస్తత్వశాస్త్రం సృజనాత్మక కళల రంగాలకు చెందిన ప్రముఖులతో "ఇంపార్టెన్స్ ఆఫ్ ఇగ్నైటింగ్ ఏ చైల్డ్స్ ఇమాజినేషన్" (పిల్లల ఊహను ప్రేరేపించడం యొక్క ప్రాముఖ్యత) అనే అంశంపై వివరణాత్మక ప్యానెల్ చర్చ జరిగిందన్నారు. పిల్లల సమగ్ర వికాసానికి కల్పన అనేది ప్రాథమిక అంశంగా ఎలా ని లుస్తుంది, అది సృజనాత్మకత సమస్య పరిష్కార నైపుణ్యాల ను ఎలా పెంపొందిస్తుంది, కొత్త ఆలోచనలను రేకెత్తించ డంలో సవాళ్లను అధిగమించడంలో వారికి ఏ విధంగా సహాయపడుతుందనే అంశాలను ప్యానెల్ చర్చించింది.

PRASAD V. POTLURI SIDDHARTHA INSTITUTE OF TECHNOLOGY
Kanuru, Vijayawada- 7, Ph: (0866) 2581699,2583037
Autonomous, Affiliated to JNTUK, Kakinada, Accredited by NAAC
Approved by AICTE- Estd. 1998, An ISO 9001:2015 Certified Institution
Sponsored by: Siddhartha Academy of General & Technical Education, Vijayawada -10

ADMISSION NOTIFICATION FOR 1st MBA 'B' CATEGORY SEATS (NON-MINORITY)

Applications are invited from eligible candidates for admission into 1st MBA under 'B' category (30%) (which includes NRI Quota) for the academic year 2024-2025. Application forms can be downloaded from **www.pvpsiddhartha.ac.in** or obtained from the college office between **10.00 am and 4.00 pm** on all working days from **30.09.2024 to 01.10.2024.** Filled-in application forms along with the required enclosures shall be submitted in the college office in person on or before 5.00 pm on 01.10.2024 along with a non-refundable amount of Rs.500/- in cash or by DD in favour of the college. The Tuition Fee and other fee shall be paid as prescribed by competent authority and informed at the time of final selection. Provisional Merit List, before verification of the original certificates and personal interview will be displayed on college notice board and website on 03.10.2024. The selection and admission will be made as per the prescribed rules.

Vijayawada,
Dt. 28-09-2024

Sd/- SECRETARY & CORRESPONDENT

PARVATHANENI BRAHMAYYA SIDDHARTHA COLLEGE OF ARTS & SCIENCE
Siddhartha Nagar, Vijayawada-520 010. Website: http://pbsiddhartha.ac.in
An Autonomous college, Affiliated to Krishna University
College with Potential for Excellence-Awarded by the UGC
Reaccredited at the level 'A+' by NAAC.
(Sponsored by: Siddhartha Academy of General & Technical Education, Vijayawada -10)

SPOT ADMISSIONS IN MBA-GENERAL, M.B.A-BUSINESS ANALYTICS & MCA PROGRAMMES

Vacant seats in M.B.A(General), M.B.A.,(Business Analytics) & M.C.A will be filled **"on the spot"** from **30th September'2024 to 7th September'2024** in accordance with the guidelines issued by APSCHE vide notification for spot admissions Dt.27/09/2024. Candidates who have not joined anywhere are required to be present with all their original certificates. Tuition Fee and processing fee are to be paid, for the programme chosen, as per the guidelines of APSCHE. It is informed that there will be no fee reimbursement for admissions made "on the spot". Visit college website **http://pbsiddhartha.ac.in** for details of vacant seats in courses

Vijayawada,
Dt. 28-09-2024

(Sd/-) Principal

ICICI Home Finance
కార్పొరేట్ కార్యాలయం: ICICI HFC టవర్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి (తూర్పు), ముంబై-400059, భారతదేశం
బ్రాంచ్ ఆఫీస్: 54-20-1B, యూనిట్ నం. 4, మూడవ అంతస్తు, సూర్య ప్రకాష్ స్క్వేర్, గురునానక్ కాలనీ, రెవెన్యూ వార్డ్ నం. 2, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520007

(నిబంధన 8(6)ని చూడండి) స్థిరాస్తుల విక్రయానికి నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (6)లోని నిబంధనతో పాటు ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ కింద స్థిరాస్తుల విక్రయం కోసం ఇ-వేలం విక్రయ నోటీసు. ICICI యొక్క అధీకృత అధికారి స్థానీయం చేయబడిన సెక్యూర్డ్ క్రెడిటరీకు సాధారణంగా ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి నోటీసు ఇవ్వబడింది. హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, ఋణం ఇవ్వబడిన కుర్రె వివరాల ప్రకారం, "ఎక్కడ ఉందో అలాగే", "ఉన్నట్లుగా ఉంది" మరియు "ఏదైనా ఉంది"పై విక్రయించబడతుంది,

Sr. No.	రుణగ్రహీత(లు) పేరు/ సహ రుణగ్రహీతలు / హామీదారులు/ చట్టపరమైన వారసులు. రుణ ఖాతా నెం.	తెలిసిన భారాలతో సురక్షిత ఆస్తి(ల) వివరాలు, ఏదైనా ఉంటే	బాకీ ఉన్న మొత్తం	రిజర్వ్ ధర అతి తక్కువ దాఖలు చేసిన మొత్తం	ఆస్తి తనిఖీ తేదీ మరియు సమయం	ఆస్తి టెండర్ తేదీ మరియు సమయం	వేలం తేదీకి ఒక రోజు ముందు	దోషం ఇచ్చే దశ
(A)	(B)	(C)	(D)	(E)	(F)	(H)		(I)
1	నూమిడిపాక వెంకటరావు (రుణగ్రహీతలు) అనుమాయ నూమిడిపాక (సహ-రుణగ్రహీతలు) LHVJW00001499296 & LHVJW00001503160	ఇల్లు రెసిడెన్షియల్ వార్డ్ నెం. 16, బ్లాక్ నెం.8, ఎస్టేట్స్ నెం. 23/2, ప్లాట్ నెం. 23, డోర్ నెం. 21-11/7-4ది, మధురానగర్, జగ్గీరు మాచవరం ప్రాంతం, విజయవాడ-11.	రూ. 31,48,956/- (సెప్టెంబర్ 26,'24 నాటికి)	రూ. 26,46,189/- రూ.2,64,619/-	09 అక్టోబర్,'24 11 AM – 3 PM	16వ తేదీ, '24 2 PM – 3PM	15వ అక్టోబర్, '24	చిన్నతక్షత స్వాధీనత

ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ Matex Net Pvt Ltd యొక్క వెబ్‌సైట్ (URL లింక్- https://assets.matexauctions.com)లో నిర్వహించబడుతుంది. Mortgagors/ నోటీసు వరకు తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలను చెల్లించడానికి చివరి అవకాశం ఇవ్వబడింది అక్టోబరు 15, 24 సాయంత్రం 5.00 గంటలలోపు లేకపోతే ఈ సురక్షిత ఆస్తులు పై షెడ్యూల్ ప్రకారం విక్రయించబడతాయి. కాలోయే బిడ్డర్(లు) ఆర్థికల్ పైన పేర్కొన్న బసినెస్ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (ఇఎమ్‌డి) ఆర్‌టిజిఎస్/ఎన్‌ఇఎఫ్‌టి డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) (కాలమ్ ఇ)ని తప్పనిసరిగా సమర్పించాలి 04:00 P.M. కాలోయే బిడ్డర్(లు) కూడా ఆర్థికల్ పైన పేర్కొన్న BBB హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో సమాచార ఫారమ్ & BBB నిబంధనలు మరియు షరతుల ఫారమ్ యొక్క సంతకం కాపీని కూడా **15 అక్టోబర్, 24వ సాయంత్రం 05.00** గంటలలోపు సమర్పించాలి. ఈమెస్ట్ మనీ డిపాజిట్ డిమాండ్ డ్రాఫ్ట్ (DD) **విజయవాడ**లో చెల్లించవలసిన "BBB హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ -చేలం"కి అనుకూలంగా జాతీయం చేయబడిన/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి ఉండాలి.

తనిఖీ, వేలం లేదా బిందర్ల సమర్పణ యొక్క నిబంధనలు మరియు షరతులకు సంబంధించి ఏదైనా మరిన్ని వివరణల కోసం, దయచేసి BBB హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ని **9920807300**లో సంప్రదించండి. అధీకృత అధికారికి ఎటువంటి ఇతర కారణాలను చూపకుండా ఏదైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు ఉంది. విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https://www.lclhfc.comని సందర్శించండి

తేదీ: 29.09.2024 :స్థలం: AP & తెలంగాణ

అధీకృత అధికారి,
ICICI హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ :CIN: U65922MH1999PLC120106